ఈనాడు
epaper.eenadu.net

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం: మెట్రో ఎండీ

ఈనాడు, హైదరాబాద్: మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం చేయాలని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతున్నట్లు పేర్కొన్నారు. వీటి అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామి అవుతామని పేర్కొన్నారు. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బుధవారం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని రసూల్‌పురాలోని హైదరాబాద్ మెట్రో రైలు కార్యాలయంలో నిర్వహించారు.

Date : 14/08/2025 EditionName : GREATER HYDERABAD PageNo :